# కర్నూలు | నంద్యాల వార్త

24 ఏప్రిల్ , 2023 | సోమవారం | పేజీలు 4


## గడప గడప పర్యటనలో ఏమ్మెల్యే శిల్పాకు బ్రహ్మరధం



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్23,ప్రబాతవార్త** శ్రీశైలం నియోజకవర్గం ఏమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదివారంనాడు సుండిపెంట పర్యటనలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు పూల వర్షం కురిపిస్తు బ్రహ్మరధం పట్టారు.వెస్టన్ కాలనీలో అన్ని ప్రాంతాల్లో కలియ తిరుగుతూ సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈక్రమం లోనే పరిస్కారానికి నోచుకోని వాటిని వెంటనే అక్కడిక్కడే అదికారులతో మాట్లడి పరిస్కరించడం జరిగింది.ఈ నేపధ్యాంలోనే కార్యక్రమంలో జగనన్న పాలన ఆయన పేదలకు అందజేస్తున్న పధకాలు వాటి తీరుతేన్నులపై ప్రజలను అడిగితెలుసుకున్నారు. అదే విధంగా వెస్టన్‌కాలనీలో ఆనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న షేహనాజ్ అనే మహిళకు వైధ్య ం ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల నగదును వారి కుటుంబానికి అందజేసారు.ఈక్రమంలోనే మెరుగైన వైధ్యం కోరకు నర ్సరావుపేట ప్రవేటు వైధ్యశాలలో వైధ్యం ఉచితంగా అందించేందుకు అక్కడి వైధ్యలతో మాట్లడి సహయం చేయడం జరిగింది.ఈ నేపధ్యాంలోనే పెదలందరికి అందుబాటులో ఉంటూ తమకు అండగా నిలుస్తానని తెలిపారు.కాగా ప్రజలందరికి తమ నియేజకవర్గంలో కావలసిన సౌకర్యాలన్నింటిని చేరువయ్యేవిధంగా పనిచేయడం జరుగుతుంద న్నారు.అదే విదంగా కాలనీలో ప్రజల సమస్యలు ఏమైన ఆర్జి ల రూపంలో వచ్చిన వాటిని తక్షణమే పరిశీలించి పరిస్కారం చేయాలని అదికారులకు సూచించారు. సుండిపెంటను మరింత అభివృద్ధి దశలో ముందుకు తీసుకుపోయే విధంగా తాను పనిచేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏంపిడిఓ మొహన్‌కుమార్, ఏపిఎస్‌పిడిసిఎల్ ఏఈ సత్యనారయణ, పంచాయితీరాజ్‌శాఖ అదికారులు,అంగన్‌వాడి సూపర్‌వైజర్ కుమారి,లైన్స్ ఇన్స్ పేక్టర్స్ ప్రబాకర్,నాగరాజు,శ్రీశైల మండలం వైసిపి నాయకులు భరత్‌రెడ్డి, వెంకటరెడ్డి, రజాక్,గుండయ్య తదితరులు పాల్గోన్నారు.

2లో

## వార్తా పత్రిక స్థానం సుస్థిరం

**: వార్త ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ్ సంఘీ జన్మదిన వేడుకలు**

**: అనాధాశ్రమంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

**కర్నూలు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** తెలుగు పత్రిక రంగంలో "వార్త" దినపత్రిక స్థానం సుస్థిరమని హోమ్ ఆఫ్ హోప్ అనాధాశ్రమ నిర్వాహకులు ప్రమీల పేర్కొన్నారు. 90వ దశకంలో ప్రారంభమైన వార్త దినపత్రిక 2004 సంవత్సరానికి ప్రభుత్వాలను నిర్ణయించే శక్తిగా ఎదగడం గమనార్హం అన్నారు. వార్తా దినపత్రిక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ్ సంఘీ పుట్టినరోజు సందర్భంగా హోమ్ ఆఫ్ హోప్ అనాధాశ్రమంలో పిల్లలకు ఆహారం అందించారు. "వార్త" కర్నూలు బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ రావు, ఎడిషన్ ఇంచార్జి మధు తదితరుల ఆధ్వర్యంలో హోమ్ ఆఫ్ హోప్‌లో గౌరవ్ సంఘీ జన్మదిన వేడుకలు జరిపారు. అక్కడి బాలబాలికలకు బ్రెడ్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హోం నిర్వాహకురాలు ప్రమీల మాట్లాడుతూ వార్త దినపత్రిక సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందింది అన్నారు. పత్రికలో వచ్చే వార్తలతో ఎందరో అభాగ్యులకు సహాయకారిగా నిలిచిందని పేర్కొన్నారు. గౌరవ్ సంఘీ వార్తాపత్రికను నడపడంలో ప్రత్యేక శైలి కనబరుస్తున్నారన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా అనాధలకు ఆహారం ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం వార్తా బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ వార్తాపత్రిక ఎప్పటికీ ప్రజల కోసమే పనిచేస్తుందని, సమాజంలో చెడును ఎండగడుతూ ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తుందన్నారు, గౌరవ్ సంఘీ ఆధ్వర్యంలో మరింత వేగంగా పత్రికా సేవలు విస్తరించనున్నాయన్నారు. కార్యక్రమంలో ఎడిషన్ ఇంచార్జ్ మధు, శ్రీనివాస్, స్టాఫ్ రిపోర్టర్ రవి ప్రకాష్, రిపోర్టర్లు వెంకటేష్, పరమేష్, వేణు, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఫిట్టింగ్.. కట్టింగ్ సిఎం..!

**- బాబు రాముడు కాబట్టి బతికిపోయారు.. - బిసిలకు ప్రత్యేక చట్టం తెస్తాం..**



**ఆదోని రూరల్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త** ఏపి ముఖ్యమంత్రి ఫిట్టింగ్ కట్టింగ్ మాస్టర్ అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఆదివారం కడితోట గ్రామం నుండి నారా లోకేష్ పాద యాత్ర ప్రారంభించారు. నారా లోకేష్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు,మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మలు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా నారా లోకేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం నుండి ప్రజలకు సబ్సీడీ పనిముట్లు ఇవ్వకుండ ఈ ఫిట్టింగ్ కట్టింగ్ మాస్టర్ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఉదయం సంక్షేమ పథకాల ద్వారా ప్రజల అకౌంట్‌లో రూ.10లు వేస్తే సాయంత్రం ఈ కట్టింగ్ మాస్టర్ రూ.100లు కట్ చేస్తున్నారని,సంక్షేమ పథకాలకైతే స్టిక్కర్లు వేస్తూ ఈ కటింగ్ పథకాలకైతే స్టిక్కర్లు వేయకుండ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిసిలకు ప్రత్యేక చట్టాన్ని తెస్తామని అలాగే వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేరుస్తామని అన్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు రాముడులా ప్రవర్తించాడు కాబట్టే ఇప్పటివరకు ఈ సిఎం..ఈ వైసిపి నాయకులు..ఉన్నారని అదే నేనైతే కథ వేరేలా ఉండేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు భాస్కర్‌రెడ్డి,దేవేంద్రప్ప, నాయకులు పాల్గొన్నారు.





## భక్తుల సందడితో శ్రీశైలక్షేత్రం..!

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్23, ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దిని తలపించాయి. శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది.కాగా భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తు తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.కాగా మల్లన్న దర్శనాబాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో అలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమం లోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందుల తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు.అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది.కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

## ఏమారితే.. యమపురికే..!

**- పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు**

**హాలహర్వి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :**



మండలంలోని ప్రధాన రోడ్లపై ఉన్న మలుపు మృత్యు పిలుపులుగా మారాయి. ఆయా ప్రదేశాల్లో ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రాణాలు గాల్లో కలవడం ఖాయం ఈ రోడ్డుపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదు. ఏళ్లు గడుస్తున్నా ఈ మలుపు వద్ద ప్రమాద సూచిక బోర్డులు,స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయలేదు. వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు.

**నిత్యం ప్రమాదాలే.. :** హాలహర్వి నుంచి చింతకుంట మీదుగా బళ్లారికి వెళ్లే మార్గంలో చింతకుంట సమీపంలో మలుపు ప్రమాదకరంగా ఉంది. ఈ మలుపు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మలుపు వద్ద ఆర్అండ్‌బి అధికారులు కనీసం ప్రమాద సూచిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. స్పీడ్ బ్రేకర్లు,సూచికలు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోలేదని వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు. ఈ మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడవు. ఏమారితే ప్రాణాలు గాలిలో కలిసి పోవాల్సిందే. ఈ మలుపు వద్ద ఎంతో మంది రోడ్డు ప్రమాదాలకు గురై గాయాల పాలు కావడమే కాక ప్రాణాలు కూడా కోల్పోయారు. గత రెండు సంవత్సరాల క్రితం నుండి విస్తరణ పనులు ప్రారంభించినా అధికారులు నిర్మాణం పనులు అర్ధాంతరంగా నిలిపి వేశారు. దీంతో ఆ రోడ్డులో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన దారులు ఆవేదన చెందుతున్నారు. అలాగే క్షేత్రగుడి నుంచి మోకా మీదుగా బళ్లారికి వెళ్లే జాతీయ రహదారిలో మలుపు మృత్యువుకు పిలుపుగా మారింది. ఈ మలుపు వద్ద నిత్యం కర్నూలు,ఆదోని నుంచి బళ్లారికి వాహనాలు తిరుగుతున్నాయి. ఆదమరచి మలుపు వద్ద ప్రయాణం చేస్తే పంట పొలాల్లోకి దూసుకుపోయి ప్రాణాలు కోల్పోవాల్సిందే. రోడ్డు విస్తరణ పెంచిన మలుపు వద్ద ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులు,స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## గ్రామ స్వపరిపాలనలో..
## ప్రజలకు భాగస్వామ్యం

**- గాంధీజీ కన్న గ్రామస్వరాజ్యం కల సాకారం కావాలి..**
**- నేడు పంచాయతీరాజ్ దినోత్సవం..**



**"పంచాయితి" గ్రామ స్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీనమైప పాలనా వ్యవస్థ.. దీనినే స్థానిక స్వపరిపాలన సంస్థల వ్యవస్థ అని, భారతదేశంలో పంచాయతీరాజ్ అని అంటారు.. 73వ సవరణ చట్టం 1992 ప్రకారం అట్టడుగు స్థాయి అధికారం వికేంద్రికరించ బడింది.. పంచాయతీరాజ్ అని పిలువబడే సంస్థ యొక్క పునాది నాడు ప్రారంభమైంది.. అందుకే పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ దీనిని జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంగా పరిగణిస్తుంది"..**

**కోసిగి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** 1957లో కమిటీ ఏర్పడిన తరువాత పంచాయతీరాజ్ భావన అమల్లోకి వచ్చింది.. 1959లో దేశంలోకి పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకొచ్చిన మొదటిరాష్ట్రం రాజస్థాన్.. ఇది మన మొదటి ప్రధాని పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో జరిగింది.. గ్రామ స్వపరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత మార్పులను సూచించాల్సిందిగా ప్రణాళిక సంఘంలోని ప్రణాళిక పథకాల కమిటి 1957 జనవరిలో బల్వంత రాయ్ గోపాల్‌మెహతా నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పాటు చేసింది..ఈ కమిటి ప్రజాస్వామ్య 'వికేంద్రికరణ-ప్రజల భాగస్వామ్యం' అనే అంశాలతో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫార్సు చేస్తూ 1957 నవంబరు 24వ తేదిన తన నివేధికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ సిఫార్సులను జాతీయాభివృద్ధి మండలి 1958లో ఆమోదించింది.. దాంతో వివిధ రాష్ట్రాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టారు.. ఇందులో భాగంగా దేశంలోనే మొదటిగా రాజస్థాన్ రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు..ఆ తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్‌లో 1959 అక్టోబరు 11వ తేదిన, అలాగే అదే సంవత్సరం..

2లో

## గురుకులంలో అదృశ్యమైన విద్యార్థి బావిలో శవమై తేలాడు

**: శవంతో పారశాల ఎదురుగా ధర్నా..**

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ ,23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 9 వ తరగతి చదివే విద్యార్థి శనివారం అదృశ్యమైన విద్యార్థి ఆదివారం సాయంత్రం బావిలో శవమై తేలాడు. విద్యార్థి బావిలో శవమై తేలడంతో స్థానికంగా కలకలం రేపుతోంది. కర్నూలు జిల్లా దిన్నెదేవరపాడు గ్రామానికి చెందిన నాగేష్ స్థానిక గురుకుల పాఠశాలలో తొమ్మిదోవ తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం 12 గంటల నుండి నాగేష్ కనపడక పోవడంతో భయాందోళనతో ఉపాధ్యాయులు రాత్రి 9.30 గంటల సమయంలో విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. రాత్రి 11 గంటల సమయంలో సెక్యూరిటీ సిబ్బంది అదృశ్యమైన విద్యార్థి కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో ఆదివారం విద్యార్థి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురుకుల పాఠశాలకు చెందిన కొంత మంది విద్యార్థులు పాఠశాల సమీపంలోని రామచంద్రారెడ్డికి చెందిన బావిలోకి ఈతకు వెళ్లారని విద్యార్థులు తెలిపారు. సెక్యూరిటీ గార్డు రాజు డార్‌మెటరీ పైన వున్న టెర్రస్ పైకి విద్యార్థులను ఎక్కించి ఈతకెళ్లిన వారి విడియోలను సెల్‌ఫోన్‌లో తీయించినట్లు వారు తెలిపారు. ఇది గమనించిన ఈతకెళ్లిన విద్యార్థులు బావి దగ్గర నుండి పాఠశాలకు చేరుకున్నారు. అయితే పాఠశాల నుండి వెళ్లిన పోయిన నాగేష్ రెండవ రోజు అదివారం తిరిగి రాక పోవడంతో కుటంబ సభ్యులు భయాందోళనకు గురైయారు. ఉపాధ్యాయులు, విద్యార్థి కుటుంబ సభ్యులు,పోలీసులు సమీపంలో వున్న బావి వద్దకు వెళ్లి అదృశ్యమైన విద్యార్థి కోసం గాలించినా ఫలితం లేదు. దీంతో నాగేష్ బావిలో పడి గల్లతైయి వుంటాడని తల్లిదండ్రులు నిర్ధారించుకుని బావి దగ్గరనే గాలించారు. ఎట్టకేలకు సాయంత్రం 6 గంటలకు శవం బావిలో నుండి తేలడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయ్యారు. విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకున్న గురుకుల సెక్రటరీ పవనకుమార్, ఆర్డీఓ దాసు, డిసిఓ శ్రీదేవి,సిఐ సుధాకర్‌రెడ్డిలు సంఘటనా స్థలం వద్దకు చేరుకుని విద్యార్థి మృతికి గల కారణాలపై ఆరా తీశారు. మృతుని కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, నాగేష్ మృతికి కారణమైన అధికారులను సస్పెండ్ చేయాలనే డిమాండ్‌లతో పాఠశాలకు ఎదురుగా శవంతో ప్రజా సంఘాల నాయకులు, ధర్నా నిర్వహించారు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని లేక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.



## శ్రీమఠంలో ఘనంగా అక్షయ తృతీయ వేడుకలు..

**- వెండి ద్వారాలను ప్రారంభించిన పీఠాధిపతి**



**మంత్రాలయం,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో అక్షయ తృతీయ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు అధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి పీఠాధిపతి ప్రత్యేక పూజలు చేశారు.ఉదయం నుండే స్వామివారికి సుప్రభాత సేవ,నిర్మల విసర్జన సేవ,రాయర పాదపూజ, అష్టోదకం, కనకాభిషేకం,పల్లకిసేవ,ఊంజల్ సేవ, మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు.శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనాన్ని గంధలేపనంతో అలంకరించారు. సుమారు రూ.75 లక్షలు విలువచేసే 120 కెజీల వెండితో నూతనంగా తయారుచేసిన గర్భగుడి ద్వారాలను పీఠాధిపతి ప్రారంభించారు. అనంతరం భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు.ఈ వేడుకల్లో ఏపి నుండేకాక కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు,కేరళ తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాస రావు, వెంకటేష్‌జోషి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్‌ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలన అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.



## రియల్..దగా..!

- అడ్డగోలుగా అక్రమ లేఅవుట్లు
- రియల్ ఎస్టేట్ వెంచర్లలో నిబంధనలకు పాతర
- ల్యాండ్ కన్వర్షన్ చేయ కుండానే.. ప్లాట్లు విక్రయాలు
- ఎకరాకు లక్షల్లో దోపిడి.?
- పక్కా.. కమర్షియల్‌గా అధికారి
- చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు



**ఎమ్మిగనూరు , ఏ ప్రిల్ 23 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు లో విచ్చలవిడిగా అక్రమ లేఅవుట్లు వెలుస్తున్నాయి. వ్యవసాయ భూములు ఎటువంటి కన్వర్షన్ లేకుండా, పురపాలక సంస్థలు, పంచా యతీల నుంచి అనుమతులు తీసుకోకుండానే కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేస్తున్నారు. కాలువలు, వాగులు, ప్రభుత్వం భూములు, అసైన్డ్ స్థలాలు కబ్జాకు గురవుతున్నా చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. కాస్తంత ఖాళీ జాగా కనపడిందంటే చాలు రాత్రికి రాత్రే చదును చేసి లేఅవుట్లు వేసి అమ్ముతున్నారు."

**- కన్వర్షన్ లేకుంటే.. కాసులు సమర్పించాల్సిందేనా.?**

ఎమ్మిగనూరు పట్టణ శివారు ప్రాంతాల్లో అడ్డగోలుగా అక్రమ లేఅవుట్లు వెలుస్తున్నాయి. వ్యవసాయ భూములు ఎటువంటి కన్వర్షన్ లేకుండా, వివిధ శాఖల నుంచి అనుమతులు తీసుకోకుండానే కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన కొందరు అధికారి పార్టీ చోటా నాయకుల అండదండలతో అనధికార వెంచర్లు వేస్తూ ప్లాట్లు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఎమ్మిగనూరు పట్టణ శివారులో ఉన్న ప్లాట్లు చదరపు గజం వేల రూపాయలు లకే విక్రయిస్తుండంతో కొనుగోలు చేసేందుకు అత్యధిక శాతం ..

2లో

**"రియల్ వెంచర్లలో నిబంధనలు పాటించడం లేదు. పంట భూములను నాన్ అగ్రికల్చర్ ల్యాండ్‌గా చేసిన తరువాత సంబంధిత అధికారులచే అనుమతి తీసుకోవాలి. వీటిని సదరు పంచాయితీకి రిజిస్ట్రేషన్ చేయాలి. 30 అడుగుల రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. వాటర్ ట్యాంక్, పార్కు తదితర సౌకర్యాలు కల్పించిన తరువాతే ప్లాట్లుగా విక్రయించాలి. లే అవుట్లలో పదిశాతం భూమిని పురపాలక సంఘానికి అప్పగించాలి. పంచాయితీల్లో అయితే ఎకరం స్థలంలో ఐదు శాతం భూమిని ప్రభుత్వానికి ఇవ్వాలి. ఈ నిబంధనలు ఎవరూ పట్టించుకోవటం లేదు.**




# గ్రామ స్వపరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం..

**(మొదటి పేజీ తరువాయి ) :** నవంబరు 1న రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో అప్పటి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా ఏపి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిలతో ప్రవేశపెట్టబడింది.. కాగా 1959లో స్థానిక స్వపరిపాలనా వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ, ఎన్నికలు మాత్రం 1964లో నిర్వహించారు.. బల్వంతరాయ్ మెహత కమిటీ సిఫార్సుల ప్రకారం ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ సంస్థలు ఆశించిన లక్ష్యాలను సాధించలేక పోయాయి.. దాంతో వీటి పని తీరును సమీక్షించేందుకు పంచాయతీరాజ్ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించడానికి 1977లో ఆనాటి ప్రధాని మొరార్జీదేశాయ్ నేతృత్వంలో జనతా ప్రభుత్వం అశోక్‌మెహాతా నేతృత్వంలోని మరొక కమిటిని నియమించింది.. ఈ కమిటి 132 సిఫార్సులతో తన నివేధికను 1978లో కేంద్రానికి సమర్పించింది.. బల్వంతరాయ్ మెహాతాకమిటీ సూచనలతో ఏర్పాటైన పంచాయతీరాజ్ వ్యవస్థలను మొదటి తరం పంచాయతీలనీ, అశోక్‌మెహాతా కమిటీ సిఫార్సులతో ఏర్పాటైన పంచాయతీరాజ్ వ్యవస్థలను రెండవ తరం పంచాయతీలనీ పేర్కొంటారు.. అశోక్ మెహాతా కమిటీ సిఫార్సుల ఆధారంగానే ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు.. అంతేకాక పీవీ నరసింహారావు నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించవలసి విషయాన్ని 1991 సెప్టెంబరులో దీనికి సంబందించిన బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం జరిగింది.. ఆ తరువాత బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి నివేధించడంతో ఈ కమిటీ సమర్పించిన నివేధికను 1992 డిసెంబరు 22వ తేదినపార్లమెంట్ ఆమోదించింది.. తదినాంతరం ఆ బిల్లులను రాష్ట్రాల శాసనసభల ఆమోదం కోసం పంపడంతో దేశంలో మెజారిటీ రాష్ట్రాలు ఈ బిల్లుకు ఆమోదం తెలిపాయి.. దీంతో అప్పటి ప్రధానిమంత్రి శంకర్‌దయాళ్‌శర్మ ఈ బిల్లుపై 1993 ఏప్రిల్ 20వ తేదీన సంతకం చేసారు.. తద్వారా 73, 74 సవరణ ద్వారా ఆ బిల్లుకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించబడింది.. పంచాయతీలకు సంబందించి 73వరాజ్యాంగ సవరణ 1993 ఏప్రిల్ 24వ తేదీనుండి అమలులోకి వచ్చింది.. అయితే 2010 ఏప్రిల్ 24న భారతదేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ దీనిని జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించారు.. అందుకే ఏప్రిల్ 24వ తేదిని పంచాయతీరాజ్ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.. ఈ నేపథ్యంలో 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1993 జూన్ లో అమలులోకి వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన తరువాత ఆ చట్టం ప్రకారంపంచాయతీరాజ్‌ను మొదటిసారిగా ఏర్పాటు చేసిన రాష్ట్రం కర్ణాటక.. కర్ణాటక రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం 1993 మే 10 తేది నుండి అమలులోకి వచ్చింది.. అంతేకాకుండ ఈ చట్టం ప్రకారం దేశంలో పంచాయతీలకు మొదటి సారిగా ఎన్నికలు జరిగిన రాష్ట్రం కూడా కర్ణాటకయే.. ఆంధ్రప్రదేశ్ నూతన పంచాయతీరాజ్ చట్టం 1994 మూడంచెల వ్యవస్థ గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ దిగువస్థాయి, మండలస్థాయిలో మండల పరిషత్ రెండవ అంచె అంటే మధ్యమస్థాయి, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్ (మూడవఅంచె)అంటే ఎగువస్థాయిని ఏర్పాటు చేసింది.. ఇంతటి ఘన చరిత్ర గల మన గ్రామపంచాయతీల అభివృద్ది కోసం తప్పనిసరిగా గ్రామ సభలను జరపాలి.. ప్రతి రాష్ట్రం పంచాయతీ దినోత్సవాన్ని ఆయా ముఖ్యమంత్రుల సమక్షంలో జరిగేలా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేయాలి.. గాంధీ కన్న కలలు సాకారం కావడానికి గ్రామ పంచాయతీలు బలోపేతం కావాలి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం పది అంశాలను పంచాయతీరాజ్ సంస్థలకు బదలాయిస్తూ ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది.. ఆయా అంశాలలకు సంబందించిన అదికారులు సంబందింత శాఖల అదీనంలో ఉంటారు.. కర్ణాటకలో 29 అంశాలను, కేరళలో 29 అంశాలను బదలాయించడం జరిగింది.. అంతేకాక రాజస్థాన్, పశ్చిమబెంగాల్, తమిళనాడులలో కూడా 29 అంశాలను బదలాయించడం జరిగింది. మన రాష్ట్రంలో కూడా 29 అంశాలను బదలాయించడానికి కృషి చేస్తే మన పంచాయతీ రాజ్ సంస్థలు మరింత అభివృద్ది దిశలో పరుగులు తీసే అవకాశాలున్నాయి..కాగా ప్రస్తుత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో కూడా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చింది.. ఈ వ్యవస్థలో గ్రామంలోని ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించి సేవలను అందిస్తోంది.. దీని వల్ల నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభించాయి.. దేశంలో ప్రతి రాష్ట్రంలో ఏప్రిల్ 24వ తేదిని పంచాయతీరాజ్ దినోత్సవం జరపాలన్న ప్రభుత్వ ఆదేశాలతో పండుగ వాతావరణం కనిపించాలి.. కానీ ఈ వాతావరణం కనిపించడం లేదు. కారణం గ్రామస్థాయిల్లో సర్పంచ్‌లుగా ఎన్నుకోబడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఇంతవరకు గ్రామ పంచాయతీ నిధులు రాకపోవడంతో సర్పంచులు సతమతవుతున్నట్లు తెలుస్తోంది..

# కోడుమూరులో ఘనంగా బసవేశ్వరుని జయంతి వేడుకలు



**కోడుమూరు,ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** స్థానిక వీరశైవలింగాయితుల దేవస్థానంలో ఆదివారం శ్రీశ్రీ బసవేశ్వరుడు స్వామి 890 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వీరశైవులకు ఆరాధ్యదేవుడు అయిన బసవేశ్వరుడు స్వామి జయంతి ఉత్సవాలకు పట్టణంలోని వీరశైవులంతా ఆలయంకు చేరుకొని భక్తి శ్రద్దలతో పూజలు గావించారు. ఉదయం నుంచి రాత్రి వరకు స్వామి జయంతి ఉత్సవాలు జరిగాయి. ఉదయం వీరశైవలింగాయితుల కమిటి సభ్యులంతా ఆలయంలో మహారుద్రాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలతో ఉత్సవాలను ప్రారంభించారు. సాయంత్రం నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమాన్ని కోడుమూరు ఎస్.ఐ ఎ.పి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరశైవలింగాయితుల సంక్షేమ సంఘం సభ్యులు బసవప్ప,ఆకుల రవి,ఆకుల రాము,గాజులక్రిష్ణమోహన్,సతీష్,దను,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు



**హొళగుంద,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో శ్రీ బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు వీరశైవ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం బసవేశ్వర స్వామి చిత్రపటాన్ని ట్రాక్టర్‌లో ఉంచి గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అలాగే 29జతల ఎద్దులకు రంగులు వేసి పూలమాలతో ముస్తాబు చేశారు. కర్ణాటక సంప్రదాయాలను పునికిపుచ్చుకున్న బసవేశ్వరుడికి ప్రత్యేక అలంకరణ చేసి వీధుల్లో ఊరేగించారు. అనంతరం శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయానికి చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాజాపంపన్నగౌడ్,సోదరుడు శివన్నగౌడ్,ధర్మకర్త తనయుడు సిద్ధార్థగౌడ్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. బసవేశ్వర స్వామి జయంతి సందర్బంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ ఉండేందుకు ఎస్ఐ శ్రీనివాసులు ఆద్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పంట పొలాలను పరిశీలించిన అధికారి

**–వార్తకు స్పందన**



**బండిఆత్మకూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని గురువారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలో సంతజూటూరు, రామాపురం, శింగవరం, లింగాపురం, జిసిపాలెం గ్రామాల్లో అకాలవర్షానికి వరిపంట తీవ్రంగా దెబ్బతినిందని ఆదివారం అకాలవర్షానికి రైతులకు అపార నష్టం ప్రభాతవార్తలో వచ్చిన శీర్షికకు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు స్పందించి మండలంలోని శింగరం, జిసి పాలె ం, లింగాపురం గ్రామాల్లో వరిపంటను పరిశీలించడం జరిగింది. వారు మాట్లాడుతూ మండలంలోని రెండురోజుల కిందట కురిసిన వర్షానికి వరిపంట పూర్తిగా దెబ్బతినిందని తెలుసుకొని గ్రామాల్లో పర్యటించి వరి పంట పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారులకు నష్టపోయిన పంటను అంచనా వేసి నివేదిక తయారుచేసి పంపాలన్నారు. ఈ నివేదికను జిల్లా కలెక్టరుకు అందించి రైతులకు తగు న్యాయం చేస్తామన్నారు. ఈయన వెంట వీఏఓలు, రైతులు పాల్గొన్నారు.

# రియల్..దగా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మంది ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. సంబంధిత అధికారులకు అక్రమ లేఅవుట్ల వ్యవహారం తెలిసినప్పటికి చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ లేఅవుట్లతో ఆయా పరిధిలోని పురపాలక సంస్థలకు రావల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోందని తెలుస్తుంది. ఇటీవల ఎమ్మిగనూరు పట్టణ శివారులోని గుడికల్ రోడ్డు, కలుగోట్ల రోడ్డు, హైకోండ వంటి ప్రధాన రహదారులో అక్రమ లేఅవుట్లు వెలిశాయి. ఇందులో ఎకరానికి దాదాపు లక్షల్లో అధికార పార్టీ చోటా నాయకులకు ముట్టచెప్పినట్లు సమాచారం. అంతేకాకుండా ఇద్దరు ప్రధాన ప్రభుత్వ అధికారులకు దాదాపు లక్షల్లో ముడుపులు ముట్టచెప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**– ఎకరాకు లక్షల్లో దోపిడి.?**

ఎమ్మిగనూరు పట్టణంతో పాటు పట్టణ శివారులో మీరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలా.? మీరు కొనుగోలు చేసిన పొలాలకు నాలా కట్టకుండా, ప్లాన్ అప్రూవల్స్ లేకుండా..విక్రయించుకునేందుకు మేము సహకరిస్తాం..మీ అక్రమ వెంచర్ల వైపు కన్నెత్తి చూడకుండ ఉండాలా.?మీరు చేయాల్సిందల్లా ఒకటే..ఎకరాకు లక్షలు చొప్పున మాకు కప్పం కడితే చాలు..మీకు ఎటువంటి అభ్యంతరాలు ఉండవు..అంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఇద్దరు ప్రధాన ప్రభుత్వ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ముడుపులు ఇవ్వకుండా వ్యాపారం చేసే వారికి చుక్కలు కనిపిస్తాయి. ఎవరైనా రియల్ ఎస్టేట్ వెంచర్ వేస్తే ఆ రెండు శాఖల సిబ్బంది వాలిపోతారు. మాట వింటే సరి..లేదంటే ఆయా నిబంధనలు, అనుమతుల పేరుతో నరకం చూపిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**– పక్కా..కమర్షియల్**

ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయంలో ఓ అధికారి పక్కా..కమర్షియల్ మారుపేరుగా మారాడు. ప్రతి విభాగంలోని కిందిస్థాయి అధికారులతో చర్చించి ఫైసలివ్వందే పని జరగదని దందా సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ ఫైల్ కదలాలన్నా అటు అధికార పార్టీ నాయకులైనా, ఇటు కార్యాల ఉద్యోగులు ఎవరైతే నాకేంటని నిస్సగ్గుగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. వసూళ్ల కోసం సొంత వ్యక్తులను ఏర్పాటు చేసుకొని దందా కొనసాగిస్తున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయానికి వచ్చిన అనతికాలంలోనే దాదాపు కోటికి పైగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఎమ్మిగనూరులో పుట్టగొడుగుల్లా అక్రమ వెంచర్లు పుట్టుకొస్తున్న ఆ అదికారి మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు

**ఆదోనిటౌన్, ఏప్రిల్23, ప్రభాతవార్త ;** మానవతావాదులైన బాబుజగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిరావుఫులే, విశ్వజ్ఞాని డాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్, విశ్వగురు బసవేశ్వరస్వామి జయంతుల సందర్భంగా డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక వివాహాలు ఘనంగా నిర్వహించారు. డీహెచ్‌పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి టి.వీరేష్ అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె.నాగరాజు, డిప్యూటీ కమిషనర్ కస్టమ్స్ అండ్ జీఎస్టీ తెలంగాణ, వై.ఎం.మోహన్‌రాజ్ జాతీయ మానవహక్కుల కార్యదర్శి, ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి, డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్ పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కె.నాగరాజు బృందం విప్లవ గేయాలను ఆలపించారు. ఈ వివాహాల కార్యక్రమాన్ని ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు అన్నివర్గాలవారు సమాన హక్కులు పొందుతున్నారన్నారు. దళితులు ఉన్నత చదువులు చదువుకొని అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల వివాహాలు జరిగాయి. అనంతరంఈ కార్యక్రమానికి సహకరించిన దళిత నాయకులందరికీ శాలువా, పూలమాలతో పాటు షీల్డ్ అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా సమితి సభ్యులు ఎ.విజయ్, నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కుమార్‌స్వామి, పట్టణ అధ్యక్షులు టి.వంశీ, ఉపాధ్యక్షులు ఎం.రమేష్, ఎ.మణి, నాయకులు ఎం.గిరిమల్లప్ప, ఎస్.నాగరాజు, ఆవుల సురేష్, ఎన్.కె.సోమశేఖర్, వైటీ దేవేంద్ర, ఉదయ్, మోజేష్, టి.గోపీ, కె.సన్నీ, ఎ.పులిరాజు, ఆటో యూనియన్ నాయకులు చంద్రప్రేమ్, ఉలిగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.25వేలు విరాళం

**బనగానపల్లెరూరల్,ఏప్రిల్23,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయానికి కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరం గ్రామానికి చెందిన నామాల వెంకటసుబ్బయ్య ఆయన సతీమణి ఈశ్వరమ్మలు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25వేలు నగదును నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.ఆర్.వెంకటేశ్వరరెడ్డికి ఆదివారం అందజేశారు.ఈ సందర్బంగా దాత దంపతులు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎంతో మహిమాన్వితమైన శక్తిపీఠంగా వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు.ఇందుకు దాత దంపతులకు ఆలయం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత

**పత్తికొండ,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** పత్తికొండ అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది(మెను) కొరత ఉంది. నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో పోలీస్ కొరత ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ టౌన్‌లో దాదాపు 30వేల జనాభా ఉంది. అర్బన్ పోలీస్‌స్టేషన్‌కు 30మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం ఐద మంది మాత్రమే పోలీసులు,ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు ఉన్నారు. హోంగార్డులు ఎక్కువగా ఉండడంతో హోంగార్డులు రాత్రి,పగలు విధులు నిర్వహించడంతో సెలవులు లేక అలసిపోయి అనారోగ్యాలకు గురవుతున్నారు. ఏ ఎస్పీ వచ్చిన పత్తికొండ అర్బన్ పోలీస్‌స్టేషన్‌పైన శ్రద్ద చూపడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే పట్టణంలో ఇలా ఉంటే ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పత్తికొండ సబ్ డివిజన్‌గా ఉన్నప్పటికి కూడా ఈ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డులతో పనులు చేయించుకుంటున్నారు. హోంగార్డులు లేకపోతే ఈ పోలీస్‌స్టేషన్ ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే అని ప్రజలు చర్చించుకుంటున్నారు. హోంగార్డులు రాత్రి,పగలు విధులు చేయడంతో విశ్రాంతి లేక తమ కుటుంబానికి దూరంగా ఉంటూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పత్తికొండ అర్బన్ పోలీస్‌స్టేషన్‌కు సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# నంద్యాలలో యువకుడు దారుణ హత్య..

**నంద్యాల ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** నంద్యాలలో హత్యల పరంపర ఆగడంలేదు.. తాజాగా ఆదివారం నంద్యాల పట్టణ శివార్లలో హుసేన్ అనే యువకున్ని కొందరు దుండగులు కీచైన్ తో పొడిచి చంపారు. విషయం తెలుసుకున్న తాలుకా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను వివరాలు సేకరిస్తున్నారు.

# ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

**– బసవేశ్వర సమాజసేవ సంఘానికి రూ.10 వేలు విరాళం అందజేసిన ఎంపీటీసీ చౌదరిబసవ**



**కౌతాళం, ఏప్రిల్23, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో ఆదివారం బసవేశ్వర జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ చౌదరి బసవ స్వగృహంలో బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి పూజ నిర్వహించారు. అలాగే కౌతాళంలోని బసవేశ్వర సమాజసేవ సంఘానికి ఎంపీటీసీ చౌదరి బసవ రూ.10 వేలు విరాళం అందజేశారు. మండలంలోని అగసలదిన్నె గ్రామంలో బసవేశ్వర జయంతి సందర్బంగా చిత్రపటానికి పూలమాలలు వేసి చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దొడ్డబసవన్నగౌడ, శ్రీకాంత్, వీరన్నగౌడ, రామన్నగౌడ, వీరభద్రగౌడ, నాగభూషణగౌడ, సోమన్నగౌడ్, నాగరాజుగౌడ్, రాజాగౌడ్, మేఘనా ఆచారి, మాంతస్వామి, తిరుమలరెడ్డి, మాంత తదితరులు పాల్గొన్నారు.

# యువగళం విజయవంతం చేయాలని పిలుపు



**కౌతాళం, ఏప్రిల్23, ప్రభాతవార్త ;** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం గోతులదొడ్డిలోని తన నివాసంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలు యువగళం పాదయాత్రకు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్‌నాయుడు, సతీష్‌నాయుడు, లంకె గోవిందు, కృష్ణ, కాత్రికి మాజీ సర్పంచ్ చంద్ర, వలీ, రామంజి, గొట్టయ్య, రహమాన్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు మా ప్రభుత్వ హయాంలోనే వేశాం ; పాలకుర్తి తిక్కారెడ్డి



**కౌతాళం, ఏప్రిల్23, ప్రభాతవార్త ;** కౌతాళం మండలంలో రోడ్లు మా టీడీపీ ప్రభుత్వ హయాంలోనే వేశామని, వచ్చి విచారించుకోవాలని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి సవాల్ విసిరారు. ఈ మేరకు ఆదివారం ఆయన వేసిన తారు రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళ: మండలంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో కుప్పగల్–కౌతాళం వరకు రూ.14 కోట్లతో 14 కి.మీ. మేర డబుల్ రోడ్డు వేయించినట్లు చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లు వేయడమే మరిచిపోయిందన్నారు. చాలా చోట్ల ప్రధాన రహదారులు అన్నీ కూడా గుంతలమయంగా మారిపోయాయన్నారు. అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయిందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల చేతుల్లో వైసీపీ పార్టీకి ఓటమి తప్పదన్నారు.

# ఘనంగా మౌనేశ్వర స్వామి రథోత్సవం

**– భారీగా తరలివచ్చిన భక్తులు**

**హాలహర్వి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నిట్రవట్టి గ్రామంలో ఆదివారం శ్రీ మౌనేశ్వరి స్వామి రథోత్సవ స్వామి రథోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాల సందర్బంగా ఆంధ్ర, కర్ణాటక గ్రామాల నుంచి భక్తులు వందలాది మంది తరలివచ్చారు. ఉదయం స్వామి వారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం,పాలాభిషేకం,జలాభిషేకం,గణపతి పూజ, రుద్రాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నందికోలు ప్రదర్శనతో జయ జయ పట్టాదయ్య స్వామి నామస్మరణతో భక్తులు విన్యాసాలు చేశారు. నందికోలు నృత్యం,బద్ద ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగిస్తు పూలవర్షం కురిపించారు. సాయంత్రం పౌరాణిక ప్రదర్శన,నందికోలు,పల్లకి సేవ రథోత్సవం చుట్టు ప్రదక్షిణలు చేశారు. ఉత్సవ మూర్తులను రథంపై ప్రతిష్ఠించారు. భక్తుల జయజయ ధ్వనుల మద్య రథాన్ని లాగి అక్కడ బసవన్నకు పూజలు చేసి తిరిగి రథాన్ని యధాస్థానికి చేర్చారు. చుట్టుపక్కల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ హాలహర్వి ఎస్ఐ విజయ్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు లింగప్ప,గ్రామ పెద్దలు లక్ష్మన్న,సర్పంచ్ లక్ష్మి,ఎంపిటిసి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం

**– ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు**



**హాలహర్వి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బాపురం గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం హాలహర్వి ఎస్ఐ ఇంద్రుడు,కానిస్టేబుల్ గోవర్ధన్‌లు సిబ్బందితో కలిసి కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఆదోనికి చెందిన అజయ్,రాజు అనే యువకులు కర్ణాటక సింధువళం నుంచి బైక్‌లో దాదాపు 125కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు బాక్సుల్లో తీసుకుని ఆదోనికి తరలిస్తుండగా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ఇంద్రుడు,కానిస్టేబుల్ గోవర్ధన్‌లు బైక్‌ను వెంటపడి పట్టుకున్నారు. బైక్‌ను అదుపులోకి తీసుకుని 125మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని బైక్‌ను సీజ్ చేశారు. అజయ్,రాజులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్ణాటక మద్యం ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎవరైనా కర్ణాటక మద్యం, నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ ఇసుక,కర్ణాటక మద్యం తదితర అసాంఘిక కార్యకలాపాలపై సరిహద్దులో ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. పోలీసులు అయ్యస్వామి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవన జయంతి వేడుకలు

**హాలహర్వి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** మండలంలోని బాపురం,విరుపాపురం,గూళ్యం,చింతకుంట తదితర గ్రామాల్లో ఆదివారం బసవన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా స్వామి వారికి ఆకుపూజలు,పంచామృతాభిషేకం,పాలాభిషేకం,గణపతి పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మంగళారతులు, ప్రత్యేక భజన కార్యక్రమాలు,నందికోలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బసవన్నలకు ప్రత్యేక అలంకరణ చేసి ఊరేగింపు నిర్వహించారు. బసవన జయంతి సందర్బంగా బాపురం,విరుపాపురం గ్రామాల్లో బసవేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,గుండయ్య స్వామి,పంపాన గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకం అందరికి మంచి నేస్తం

**బనగానపల్లె,ఏప్రిల్23,ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మనందాచారి ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని పుస్తకం యొక్క విశిష్ఠత,పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఆదివారం చేపట్టడం జరిగింది.ముందుగా సదస్సును ఉద్దేశించి బ్రహ్మనందాచారి మాట్లాడుతూ పుస్తకం అందరికి మంచి నేస్తమని అమ్మలా లాలిస్తుందని,నాన్నలా ఆదరిస్తుందని,గురువులా బోధన చేస్తుందని,ఒంటరి తనంలో స్నేహితుడిలా అక్కున చేర్చుకుంటుందని అదే విధంగా అలసిపోయిన మనస్సులకు సేద తీరుస్తుందని ముఖ్యంగా ప్రతిఒక్కరు ఉన్నత పౌరులుగా ఎదగడానికి తోడ్పాటునందిస్తుందన్నారు.ఈ మేరకు కందుకూరి వీరేశలింగం పంతులు అన్నట్లుగా చినిగిన చొక్కా అయిన వేసుకో ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కోవడం మానుకోవద్దన్నారని ఆయన గుర్తు చేశారు.అలాంటి పుస్తకాన్ని మనమందరం ఆదరించాలని బ్రహ్మనందాచారి అన్నారు.అనంతరం బ్రహ్మనందాచారి చేతుల మీదుగా పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాలసరస్వతి భజన మండలి అధ్యక్షులు బాలహనుమంతు,శ్రీనివాసులు,బాషా,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ని ప్రశ్నించే స్థాయి మీకు లేదు..

**– ఎమ్మెల్సీ బిటి నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు**



**ఆదోని రూరల్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ప్రశ్నించే స్థాయి వైసిపి నాయకులకు లేదని ఎమ్మెల్సీ బిటి నాయుడు,టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడులు అన్నారు. ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలికారని దానిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు నామమాత్రంగా జనాలు ఉన్నారని అంటున్నారు మేము చెప్పడమే కాదు ఇంటెలిజెన్స్ రిపోర్టులో కూడా లక్ష మందికి పైగా జనాభా కలిశారని రిపోర్టులు చెబుతున్నాయన్నారు. ఈ విషయం వారికి కూడా తెలిసే ఉంటుందని అనుకుంటున్నామన్నారు. సర్వే నం.352లో నేను అవినీతికి పాల్పడి ఉంటే చర్చకు మేము ఎక్కడికైనా వచ్చేందుకు సిద్దమని అన్నారు. శ్రీ ఉరుకుంద ఈరన్న,వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రమాణం చేయడానికి కూడా మేము సిద్దమేనని బిటి నాయుడు,ఉమాపతిలు అన్నారు. ఆదోని పట్టణ నడిబొడ్డున ఉన్న కొండలు కరిగిపోయాయని వారికి తెలియకుండానే కరిగిపోతుందా..లేక బయట వారు దోచుకుపోయారా..వారు దోచుకుపోతుంటే వీళ్లు ఏం చేస్తున్నారని..వారు ప్రశ్నించారు. వైసిపి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అవినీతికి పాల్పడకపోతే మేము మా కుటుంబ సభ్యులు దేవాలయానికి వస్తామని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి వారి కుటుంబ సమేతంగా దేవాలయానికి వచ్చి మేము అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేయగలరా అన్నారు. నిజానిజాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బుద్దారెడ్డి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల హక్కులపై ఐక్యమత్యంతో పోరాడాలి

**నంద్యాల టెక్కె ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రజకుల హక్కులపై ఐక్యమత్యంతో పోరాడాలని రాష్ట్ర కార్యదర్శి అల్వకొండ మద్దిలేటి పిలుపునిచ్చారు. నంద్యాలపట్టణంలోని హౌసిం గ్‌బోర్డు కాలనీలోని గంగమ్మగుడి అవరణలో రజక సంఘ నూతన కార్యవర్గాన్ని మద్దిలేటి అధ్యక్షతన ఎన్నుకున్నారు. ఈసందర్బంగా మద్దిలేటి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరు రజకుల అభివృద్దే ధ్యేయంగా సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70సంవత్సరాలు దాటినా రజకులపై వివక్షత కొనసాగుతుందని రజకులపై దౌర్జాన్యాలు, లైంగిక వేదింపులు, అత్యాచారాలు, గ్రామ బహిస్కరణలు నేటికి కొనసాగుతుండడం దురదృష్టకరమన్నారు. మురికిపట్టిన బట్టలను శుభ్రం చేస్తు సేవ చేస్తున్న రజకులపై దౌర్జన్యాలకు పాల్పడడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా రజకులందరు ఐక్యమత్యంగా ఉండి ఐక్యమత్యంతో పోరాడాలని సాంఘీక బహిష్కరణలకు, దాడులకు, సామాజిక రక్షణ చట్టాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసేంతవరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల మాదిగా 50 సంవత్సరాలు దాటిన రజకులకు ప్రభుత్వం పెన్షన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వసుపత్రుల్లో దేవాలయాల్లో రజకులకు ఉద్యోగాలు కేటాయించాలని రాజకీయ, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈసందర్బంగా ఎన్నికైన నూతనకార్యవర్గాన్ని మద్దిలేటి అభినందించారు. జిల్లా కన్వీనర్‌గా నాగరాజు, గౌరవాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా రాము, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులుతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

**: సిపిఐ ఎంఎల్ 54వ ఆవిర్భావ దినోత్సవం.. జండా ఆవిష్కరణ**

**: సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి కె.భాస్కర్**

**: ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలలి సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి కె.భాస్కర్**

**కర్నూలు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని కర్నూలు పట్టణంలో సి క్యాంప్ నందు లెనిన్ చిత్రపటానికి జిల్లా నాయకులు రంగనాయకులు, పీ వై ఎల్ జిల్లా కార్యదర్శి రమేష్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. సుత్తి కొడవలి జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో భూమి, బుక్తి, విముక్తి కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా 1969 నుండి నేటి వరకు అనేక మంది విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఈదేశంలో దోపిడీ, దౌర్జన్యం నిర్మూలించాలంటే, వర్గాలు లేని నూతన సమాజాన్ని ఏర్పాటు చేయాలంటే అది పోరాట పంథా ద్వారానే సాధ్యమవుతుందన్నారు. భారతదేశంలో మతం ముసుగులో పాసిస్టు పాలన కొనసాగుతుందన్నారు. ప్రజల పైన నిత్యం దాడులు కొనసాగుతున్నాయన్నారు. ప్రజా సంపదను నిలువునా కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేకమైన దుర్మార్గపు చట్టాలను చేస్తున్నారన్నారు. ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వాలు, పాలకులు కార్పొరేట్ శక్తుల చేతిలో కీలుబొమ్మల్లా మారి దేశ సంపదను కొల్లగొడుతున్నారన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ ఆస్తులను తెగనమ్ముకుంటున్నారన్నారు. వర్గాలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలంటే ఈ దోపిడి దళారీ బూర్జువా ప్రభుత్వాలను ప్రజలు కూకటి వేళ్ళతో కూల్చి వేస్తారని ప్రభుత్వాలను పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ నగర అధ్యక్ష కార్యదర్శులు మనోహర్, సురేష్ నాయక్, నాయకులు దేవేంద్ర గౌడ్, బిన్ను, మధు, చిన్న,రాము,సాయి, దినేష్‌నరేష్, రాజు మొదలైన వారు పాల్గొన్నారు.



## మైపర్‌లో ఘనంగా ఫేర్వెల్ పార్టి



**కర్నూలు విద్య, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని మైపర్ ఫార్మసీ కళాశాలలో ఫేర్వెల్ పార్టి ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్య క్రమంలో బి ఫార్మసీ నాల్గవ సంవత్సరం విద్యార్థులకు మూడవ సంవత్సరం విద్యార్థులు ఫేర్వెల్ పార్టి నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్, కళాశాల అకాడమిక్ డైరెక్టరు డా.స్టెల్లా సతీష్ హాజరయ్యారు. ఈసందర్భంగా డా.ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తాము ఆశించిన ఆశయాలను ఉద్యోగ అవకాశాలను పొందాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జె రవికుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. సురేష్, అకాడమిక్ డీన్ ఎం రాజ్‌కుమార్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీఅనగా దత్త జ్ఞాన బోధ సభా ట్రస్ట్ వారి అధ్వర్యంలో మజ్జిగ, పులిహోర పంపిణి



**కల్లూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** జయ గురుదత్త శ్రీ గురుదత్త శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి దివ్య ఆశీస్సులతో కర్నూలు సూర్యనారాయణస్వామి దేవాలయం నందు ఆదివారం అక్షయ తృతీయ సందర్భంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద చల్లని మజ్జిగ, పులిహోర సుమారు 1500 మందికి పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 29వ వార్డు కార్పొరేటర్ ఎస్ సుదర్శన్‌రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. శ్రీసూర్యనారాయణస్వామి దేవాలయం తరుపున శ్రీఅనగా దత్త జ్ఞాన భోద సభా ట్రస్ట్ వారి అధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు టి శివరామకృష్ణ, డా.అంజనేయులు, డా. సిఎ నగేష్, వర్మ, బి ప్రకాష్, సిఎ రమేష్ వర్మ, టి శ్రీదేవి, ఎన్ రమణ, సి ఏ రాజేశ్వరి, పి జ్యోతి, ఎస్ శైలజ, తదితరులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీగా సాతనూరు ఎంపిక..





**సాతనూరు(కోసిగి), ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** జాతీయ గ్రామ పంచాయతీ దినోత్సవం సందర్భంగా కోసిగి మండలంలోని సాతనూరు గ్రామం ఉత్తమ పంచాయతీగా ఎంపికైనట్లు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఆదివారం తెలిపారు.. సోమవారం కర్నూలులో జరుగుతున్న జాతీయ గ్రామ పంచాయతీ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ మంగమ్మకు ఈ అవార్డును అందిస్తున్నట్లు తెలిపారు.. గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు చేయుటలో సర్పంచ్ మంగమ్మ ఎంతో కృషి చేసారని, పలు వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటుతో పాటు పలు కాలనీలలో మంచినీటి కొళాయిలను వేయించి ప్రజలకు పలు సమస్యలను పరిష్కరించడంలో సర్పంచ్ మంగమ్మ చేసిన సేవలకు ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక చేసినట్లు తెలిపారు.. సాతనూరు గ్రామంకు ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం పట్ల ఎంపిడీవో రాజేంద్రప్రసాద్, గ్రామ కార్యదర్శి సోమన్న అభినందనలు తెలిపారు..గ్రామంలో ఇంకా అభివృద్ధి పనులు చేసి జాతీయ స్థాయిలో అవార్డులను తీసుకోవాలని సూచించారు..

## తప్పిపోయిన వృద్ధుడి ఆచూకీ లభ్యం



**మంత్రాలయం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఈ నెల 18వ తారీఖున శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో 30 మంవది భజన మండలి భక్తుల్లో ఒకరైన సోమయ్య అనే భక్తుడు అదృశ్యమైన సంఘటన జరిగింది. విచారణ చేపట్టిన మంత్రాలయం పోలీసులు ఆదివారం అధృశ్యమైన వృద్ధుడిని వెతికి పట్టుకున్నారు. ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తెలిపిన వివరాల మేరకు గుంటూరు జిల్లా పెద్దకాకాణి మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన 75 సం.ల వృద్ధుడు సోమయ్య శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకొని బయటకు వచ్చాడు. అయితే వృద్ధుడికి మతిస్థిమితం లేకపోవడంతో అదృశ్యమైనట్లు వృద్ధుడి మనవడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మూడు రోజుల పాటు వెతికిన పోలీసులు ఆదోని మండలం బైచిగేరి గ్రామంలో ఉన్నట్లు తెలుసుకొని వృద్ధుడిని మంత్రాలయం తీసుకువచ్చారు. మనవడు తేజకు వృద్ధుడిని అప్పగించారు. అంతకుముందు వృదుడికి పోలీసుల ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స చేయించారు. వృదుడిని వెతికి పట్టుకున్న సంఘటనలో ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ రంగస్వామిని సిఐ శ్రీనివాసులు, ఎస్ఐలు ప్రత్యేకంగా అభినందించారు.

## ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిని గజ్జహళ్లి నాయకులు

**హొళగుంద, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామ సర్పంచ్ ఆరుబట్ట నాగమ్మ తనయుడు గిరిమల్ల, వైసిపి నాయకులు దాసరి రాము, సిద్ధలింగ, ఆచారి, పంపాపతి, కోటి రంగప్ప, డీలర్ గోపాల్, కొత్తింటి బసవలు ఆదివారం ఎస్ఐ వి శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రశాంతమైన గ్రామాల్లో ఎవ్వరు కూడా గొడవలకు వెళ్లకుండ అన్నదమ్ముల్లా కలిసిమెలసి ఉండాలన్నారు. గ్రామాల్లో పిల్లలను చదివించి విద్యావంతులను చేయాలని ఆయన సూచించారు. ఏవైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.



## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్23, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు ఎ.ఎల్.శ్రీనివాస్ మరియు వారి బృందం, రాజనగరం, తూర్పుగోదావరి జిల్లా వారిచే గాత్రకచేరి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ గాత్రకచేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక నిను విన, శంభో శంకా, శివనామమే నా గానము, సాంబసదాశివ తదితర గీతాలను ఆచటం లక్ష్మి శ్రీనివాస్, సలాది బ్రహ్మనందరావు, రాజు, రమణ, శ్రీరామచంద్రమూర్తి, పూసల శ్రీనివాస్ తదితరులు అలాపించారు. ఈ కార్యక్రమానికి హర్మనియం సహకారాన్ని అద్దంకి శివరామకృష్ణ అందిస్తుండగా, మృదంగ సహకారాన్ని కోటిపల్లి సూరిబాబు అందించడం జరిగింది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయనృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## 29న నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు

**కొత్తపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో ఈ నెల 29న నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. సి.యస్.ఐ.చర్చి ఆరవ వార్షికోత్సవం సంధర్భంగా నిర్వహిస్తున్నట్లుగా చర్చి కమిటీ సభ్యులు తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.20 వేలు, రెండవ బహుమతి రూ,10వేలు, మూడవ బహుమతి రూ.5 వేలు దాతల ద్వారా నగదు బహుమతులు ఇవ్వడం జరగుతుందన్నారు. ఆసక్తి కలిగిన జట్లు ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఎంట్రీ ఫీజు రూ.500లు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు.

ఫోటోరైటప్:1.విద్యుత్ అదనపు ట్రాన్స్‌ఫార్మర్ (పిజిడిఎల్2)

## పగిడ్యాలలో అదనపు ఫవర్‌ట్రాన్స్ ఫార్మార్ ఏర్పాటుకు శ్రీకారం



**పగిడ్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాలలో అదనపు ఫవర్ ట్రాన్స్‌ఫార్మార్ (5ఎంవిఏ సామార్థ్యంగల) ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు ట్రాన్స్‌కో ఎఈ క్రాంతికుమార్ అదివారం తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గతంలో 5 ఎంవిఏ సామార్థ్యంగల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మార్ ఏర్పాటు చేశారు. అయితే అదనంగా 5ఎంవిఏ సామార్థ్యంగల ఫవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ సరఫరా నెహ్రూనగర్ మినహా కొత్త ముచ్చుమర్రి, పాతముచ్చుమర్రి, వనములపాడు, అంజనేయనగర్, బీరవోలు, సంకిరేణిపల్లె, పగిడ్యాల, లక్ష్మాపురం, ప్రాతకోట, గణపురం గ్రామాలకు విద్యుత్ సరఫరాఅవుతుంది, అయితే అధిక విద్యుత్ వినియోగం (లోడ్) దృష్టిలో వుంచుకుని అదనంగా 5ఎంవిఏ సామార్థ్యంగల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మార్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఏలాంటి సమస్యఉత్పన్నంకాదనీ ట్రాన్స్‌కో ఏఈ కాంత్రికుమార్ తెలిపారు.

## మణేకుర్తిలో దుర్గాదేవి,దేవమ్మ అవ్వలకు ప్రత్యేక పూజలు

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మణేకుర్తి గ్రామంలో దుర్గాదేవి, దేవమ్మ అవ్వలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం దుర్గాదేవి, దేవమ్మ అవ్వల దేవాలయాల్లో అమ్మవార్లకు లక్ష్మీపూజ, కుంకుమార్చన, మహామంగళారతి తదితర పూజలు చేశారు. అలాగే గ్రామస్తులంతా ఐక్యమత్యంతో ఉండాలని పాలప్రమాణం తీసుకున్నారు. ఈ నెల 25,26వ తేదీల్లో ఊరుదేవర ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ పూజల్లో సర్పంచ్ కొల్లమ్మ, దేవేంద్రప్ప, మేటి నారాయణరెడ్డి, కల్లుబావి దేవేంద్రప్ప, డీలర్ వెంకటేష్, కె అయ్యాళ్లప్ప, గర్జి మూకన్న, గుడి నాగేంద్ర, ఎర్రగుడి అన్నయ్య, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ పోలీసులకు పర్సనల్ కిట్లు అందజేత

**నంద్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఎండల బారీన పడకుండా ట్రాఫిక్ పోలీసులకు పర్సనల్ కిట్లను జిల్లా ఎస్పీ కే రఘువీర్‌రెడ్డి ఆదివారం అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని ట్రాఫిక్ పోలీసులు ఎండల్లో విధులు నిర్వహిస్తుంటారని వారు ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు కౌబాయి టోపీలు, చలువ కళ్ళ అద్దాలు, తెలుపు, మరియు నీలం టోపీలను పోలీసులకు అందజేసినట్లు తెలిపారు. ఈపర్సనల్ కిట్లను కాత్యాయిని మెడికల్స్ సెవెన్ హిల్స్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టరు ఆర్ మారుతికుమార్ అందజేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డిఎస్పీ సి మహేశ్వర్‌రెడ్డి, నంద్యాల పట్టణ సిఐలు, సిసిఎస్ సిఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

## నేడు వైయస్ఆర్ సెంటినరీలో స్పందన కార్యక్రమం



**నంద్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటినరీహాల్‌లో స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఆదివారం తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని సంబంధిత ఫిర్యాదులను అయా శాఖల అధికారుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను అయా మండలాల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయిల్లో కార్యాలయాల్లో యదాతదంగా స్పందన కార్యక్రమం ఉంటుందని కలెక్టరు తెలిపారు. స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులందరు హాజరుకావాలని కలెక్టరు అదేశించారు.

## పాఠశాలల ముఖ్యకార్యదర్శి ఒక వైపు మాత్రమే చూస్తున్నారు



**నందికొట్కూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రాష్ట్ర పాఠశాలల ముఖ్యకార్యదర్శి ఒక వైపు మాత్రమే చూసి ఉపాధ్యాయులపై ఆరోపణ చేస్తున్నారని రెండ వైపుల చూస్తే వాస్తవాలు తెలుస్తాయని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ గాదె రోశన్న అన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు విద్యాశాఖలోని డొల్ల తనాన్ని, ప్రభుత్వ యొక్క లోపాలను ప్రజల ముందుంచి ఎండగడుతున్న ముఖ్య కార్యదర్శి ప్రభుత్వం సరఫరా చేస్తున్న షూస్, బ్యాగులు, పౌష్టికాహారం కిట్లు నాణ్యత లేకుండా వస్తున్నాయని వాటిపై కూడ తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని కేవలం ఉపాధ్యాయులను దోషులుగా చూపడం దారుణమన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ చేయలేని పనులు మీరు సాహసంతో చేస్తున్నారని, ఏదో విధంగా ఉపాధ్యాయులను వేధించాలి, కించపరచాలి అనే ధోరణిలో తనిఖీలు అంటు ప్రజల వద్దకు వెళ్ళి ఉపాధ్యాయులను బలి చేయవద్దని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన డాక్టర్ బిఅర్ అంబేద్కర్ గురుకులం ప్రవేశపరీక్ష



**పగిడ్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఅర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో అదివారం నిర్వహించిన 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 5వ తరగతి ప్రవేశపరీక్షకు 675 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకావలసి వుండగా 147 మంది గైర్హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశపరీక్షకు విద్యార్థిని విద్యార్థులు 313 మంది హాజరు కావలసి వుండగా 54 మంది గైర్హాజరయ్యారన్నారు. మండల విద్యాశాఖాధికారి సుభాన్, నిర్మల పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించారన్నారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందనీ, 5వతరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు.

## జోరుగా కల్తీమాంసం విక్రయాలు



**శిరివెళ్ల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అయా గ్రామాల్లో మాసం ధరలు చుక్కలు చూపుతున్నాయి. అధిక రేట్లు వసూలు చేస్తు జనాల జేబులు ఖాళీచేస్తున్నారు. ఎక్కడా లేనివిధంగా నిత్యం నీటిలో ముంచుతూ, తేలుస్తు రూ.700 నుంచి రూ.800లకు మటన్ క్రయ విక్రయాలు జరుపుతున్నారు. ఇదిఏమిటని అడిగేవారు లేరు. ఇష్టానుసారంగా గొర్రెలు, మేకలు, పొట్టెళ్లు, తుకాలలో దోపిడి నాణ్యత లేని మాంసాన్ని తెల్లవారుజాము నుంచే అనారోగ్యంతో ఉన్న జంతువులను, గొర్రలను కోస్తు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. ధరల నియంత్రణ అనేది తనిఖీ అసలేలేదు, అంతా కల్తీ మాంసం అంటు జనాలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కృషి చేస్తాం

**- వైకుంఠం మల్లికార్జునచౌదరి**



**హొళగుంద, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** రానున్న 2024 ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో టిడిపి గెలుపుకు కృషి చేస్తామని ఆలూరు నియోజకవర్గ టిడిపి మాజీ ఇంచార్జ వైకుంఠం మల్లికార్జునచౌదరి, టిడిపి సీనియర్ నాయకులు ఈడిగ గోవింద్‌గౌడ్, మాజీ ఎంపిపి భీమలింగప్పచౌదరిలు అన్నారు. ఆదివారం హొళగుందలోని వైకుంఠం మల్లికార్జున చౌదరి వ్యక్తిగత కార్యాలయంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం చేసినందుకు హొళగుంద మండల టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరకొస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఏకమై కలిసిమెలసి కష్టపడి రానున్న ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో టిడిపిని అఖండ మెజార్టీతో గెలిపించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేంద్రప్ప, ఎర్రిస్వామి, గుర్రం అనిల్, హొళగుంద మాజీ మండల కన్వీనర్ ఈరన్నగౌడ్, అయ్యప్ప, గిరి, వలి, గౌతమ్ నాయుడు, హొళగుంద వైకుంఠం యువత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి విశేష స్పందన



**నందికొట్కూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మా నమ్మకం నువ్వే జగనన్న మరియు మా భవిషత్తు జగనన్నే కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన వస్తున్నదని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని 13,16 వార్డులలో జరిగిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎంత లబ్దిది పొందింది వివరిస్తూ కొన్ని ప్రశ్నలు వేసి వారి నుండి అనుమతి తీసుకొని జగన్ స్టిక్కర్లను ఇంటికి అతికించారు. జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ప్రజలు ఆయనను ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు. సచివాలయ కన్వీనర్లు చింతా విజయబాస్కర్, బాండ్స్ శ్రీను, పి.రమేష్, ఎస్.రవి, చింతా నాగేంద్ర, అబ్దుల్ రహిమాన్, జాకీర్, డి.రమేష్, మైనార్టీ నాయకులు అబుబక్కర్, గృహారథసారదులు పాల్గొన్నారు.

## రజకుల హక్కుల సాధనకై రజకులు ఏకం కావాలి



**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకుల హక్కుల సాధనకై పోరాడాలని ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్యసమితి రాష్ట్ర అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలోని రెవిన్యూ నిశాంతి భవన్ నందు ఆదివారం రజక కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి, నంద్యాల, కర్నూలు జిల్లాల్లో అనేక చోట్ల రజకులపై దాడులు జరగడాన్ని తీవ్రంగా ఖండించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో వాలింటీర్ దుర్గా అనే రజక మహిళపై కొందరు వ్యక్తులు మానసికంగా, శారీరకంగా వేధించి హింసించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రజకులకు ఎస్సీ, ఎస్టీల మాదిరిగా రజక యాక్టును వెంటనే అమలుచేయాలని, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రజక విద్యార్థుల కోసం ప్రతి జిల్లాలో రజక ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలని రజకులకు 50 సంవత్సరాలు నిండిన వారికి రూ.5 వేలు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ప్రతిజిల్లాలో రజక సామాజిక వర్గానికి చెందినటువంటి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించి ప్రభుత్వమే నిధులు కేటాయించి నిర్మాణం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో దోబీగాట్లకు స్థలాన్ని కేటాయించి ప్రభుత్వమే నిర్మాణం చేపట్టాలన్నారు. రజకుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నంద్యాల జిల్లా రజక కమిటీని ఎన్నిక చేయడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షునిగా జూటూరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా అవుకు వెంకటేశ్వర్లు, మురళీమోహన్, చాణక్య, ప్రధాన కార్యదర్శిగా దుపాటి చిన్న, కార్యదర్శులుగా మేకల సుబ్బన్న, డి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా రామకృష్ణ, రత్నమయ్య, నందమూరినగర్ అంజనేయులు, జిల్లా కమిటి సభ్యులు బాల్‌కొండ అంజనేయులు, శేషు, నాగరాజు, శంకర్, వెంకటరత్నం, రామాంజనేయులు వీరిని ఎన్నిక చేయడం జరిగింది. ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జూటూరు వెంకటేశ్వర్లు, దూపాటి చిన్న, మాట్లాడుతూ రజక అభివృద్ధికి, ఎస్సీ సాధన కోసం సంఘం యొక్క నియమాలు పాటిస్తు రజక హక్కుల సాధనకై ప్రభుత్వాలపై అలుపెరగని పోరాటాలు చేస్తామన్నారు.

## పంచాయితీ సెక్రెటరీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేయాలి

**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఏ గోకులపాడు గ్రామ పంచాయితీ సెక్రెటరీ జే స్వప్నపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదుచేసి, సస్పెండ్ చేయాలని రాయలసీమ మాదిగ దండోర డిమాండ్ చేశారు. మాదిగ దండోరా కార్యలయం ఎల్బినగర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి రాయలసీమ మాదిగ దండోర వ్యవస్థాపక అధ్యక్షులు అనంతరత్న మాదిగ, ఎమ్మార్పిఎస్ నాయకులు నాగన్న మాదిగ, అట్రాసిటి గురైన ఏ గోకులపాడు గ్రామస్థులు బాధితులు స్వాములు మాదిగ రాజు, మాదిగ గంగాధర్, మాదిగ లక్ష్మయ్య, మాదిగ చిన్న రంగస్వామి, మాదిగ వెంకటలక్ష్మి, మాదిగ గిడ్డమ్మలు పాల్గొన్నారు. ఈసందర్భంగా అనంతరత్నమాదిగ మాట్లాడుతూ ఏప్రిల్ 14న గోకులపాడులో పంచాయితీ సెక్రెటరీ స్వప్న అధ్యక్షతన డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఇందుకు గ్రామంలో ఓసి, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజలు పాల్గొన్నారు. ఈసభలో పంచాయితీ సెక్రెటరీ అధ్యక్షులుగా ఉంటూ ఒసి కులస్థులైన ఎస్ మధుసూధన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, హనుమంతరెడ్డిలను మాట్లాడించి సభను సమాప్తం చేశారని ఇందుకు గోకులపాడు గ్రామానికి చెందిన విద్యావంతుడైన బి స్వాములు రెడ్డిగారిని మాట్లాడిస్తున్నారు మమ్ములను మాట్లాడించలేదు కనీసం దళిత మహిళా అయిన గ్రామ సర్పంచ్ నైనా మాట్లాడించడం లేదని ప్రశ్నించగా కోపాద్రిక్తులైన అగ్రవర్ణాలు, ముగ్గురు పంచాయితీ సెక్రెటరీలు కలిసి స్వాములను కుల దూషణ చేశారన్నారు. దాడికి కారకులైన పంచాయితీ సెక్రెటరీ, జే స్వప్నకుమారి పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు.

## మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమం



**బనగానపల్లె, ఏప్రిల్23, ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని జోలాపురం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక వైసీపీ నాయకులు సాధనగిరి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో నవరత్నాల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాల గురించి, ప్రజలు ప్రభుత్వ ఫలాల ద్వారా పొందుతున్న లబ్ది గురించి వారు వివరించారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి అనుకూల స్పందన మరియు ప్రభుత్వం పై ఆదరాభిమానాలు వస్తున్నాయని వైసీపీ నాయకులు తెలిపారు. అదే విధంగా వైసీపీ నాయకులు మన జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న మంచిని స్వయంగా ప్రజల ద్వారా తెలుసుకుని వారి మొబైల్ ఫోన్ల నుంచి వారి అనుమతితో జగనన్నకు చెబుదాం అనే టోల్‌ఫ్రీ నంబర్ 8296082960కు మిస్డ్‌కాల్ ఇప్పించడం జరిగింది. అదే విధంగా ఇంటి యజమానుల అంగీకారంతో మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్ల అంటించడం జరిగింది. ఈ సంద్భంగా వైసీపీ నాయకులు సాధనగిరి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పేద ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలు కులాలకు, మతాలకు, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అదే విధంగా ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల శివారెడ్డి, సుంకరి సుధాకర్, ఎస్.గోపాల్, శ్రీరాముల రామకృష్ణ, ఎస్.రామేశ్వరుడు, ఎస్.బాలకృష్ణ, మోపూరి శ్రీనివాసులు, బాల మద్దిలేటి, ఎస్.ప్రసాద్, సూరి, శ్రీపతి శ్రీనివాసులు, వరద శంకర్, తోట హుస్సేన్ సాబ్, గాలి మహేష్, శ్రీరాముల శ్రీనివాసులు, తందు విభూదయ్య, గుడిపాటి శివారెడ్డి, గుడిపాటి రామయ్య, బిల్ల వెంకటసుబ్బయ్య, మున్నా, వలంటీర్లు, గృహసారథులు సునీల్, సురేష్, పసుపల బాలరాజు, బందెల రామచంద్రుడు తదితరులు పాల్గొనా న్నరు.

## బసవేశ్వరా...మమ్ము దీవించ రారా..



**కోసిగి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** వీరశైవులు అత్యంత భక్తితో ఆరాధించే శ్రీ బసవ జయంతి వేడుకలను కోసిగిలో వీరశైవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు.. బసవేశ్వరా మమ్ము దీవించగా రారా అంటూ వేడుకుంటూ.. జై బసవా..జైజై బసవా అనే నినాదాలతో ఊరేగింపు అలరారింది..ముందుగా స్థానిక శ్రీశంకరలింగేశ్వర దేవాలయం నుండి బసవన్నలకు ప్రత్యేక పూజలు చేసి వాటికి హారతులను అందించారు.. మహిళలు, పిల్లలు హారతులతో ముందుకు కదలగా బసవన్నలను గ్రామంలో భక్తితో ఊరేగించారు..అంతేకాక ఈ బసవన్నకు ప్రీతిపాత్రమైన నందికోల సేవలతో భక్తులు నర్తన చేయగా ఇది పలువురిని ఆకర్షించింది..గ్రామ పుర వీధుల గుండా ఊరేగిస్తూ ఊరి వాకిళ్లి, ఈశ్వర దేవాలయం మీదుగా తిరిగి శ్రీశంకరలింగేశ్వర స్వామి దేవాలయంకు చేరుకుంది..ఈ సందర్భంగా వైఎస్సార్ సర్కిల్‌లో నిర్వహించిన నందికోలసేవ భక్తులను అలరించింది..ముఖ్యంగా శ్రీబసవేశ్వరుడి వేషదారుణలు, వారు చేసిన పలు విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి..ఊరేగింపుకు ముందు ఎద్దులను, ట్రాక్టర్‌పై బసవేశ్వరుడి చిత్రపటంతో జేజేలు పలుకుతూ వీరశైవ లింగాయత్ జంగమలు భక్తి శ్రద్దలతో కార్యక్రమాన్ని నిర్వహించారు..ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తును నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కోసిగి వీరశైవ సేవా సంఘం నాయకులు బెట్టన్నగౌడ్, మఠం జగదీష్‌స్వామి, మహాంతేష్‌స్వామి, టీచర్ రాజమౌళీ, బుక్కిటి వీరేష్, మట్టే విజయ్‌కుమార్, సోమశేఖర్, బసవరాజు, జేసిబి మల్లికార్జున, గుడికల్ రమేష్, బెళగల్ మల్లికార్జునగౌడ్, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.8.28 లక్షల చెక్కుల పంపిణీ



**నంద్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 12 మంది లబ్దిదారులకు రూ.8.28 లక్షల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఆదివారం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వా ్యధులకు ముఖ్యమం త్రి సహాయ నిధి కింద ఈ నిధులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు రూ.4,85,48,000 విలువైన చెక్కులను అందజేయడం జరిగిందని అంతే కాకుండా అనేక వ్యాధులకు శస్త్రచికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదవారి ఆరోగ్యానికి జీవితాలకు అండగా నిలుస్తానని హామి ఇచ్చారని ఆ హామిని నిలబెట్టుకొని సిఎం ఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు ఇప్పటికే ఆరోగ్యశ్రీ కింద 1000కి పైగా వ్యాధులను చేర్చడం జరిగిందని మిగతా వ్యాధులకు సంబంధించి శస్త్రచికిత్సల కోసం సిఎంఆర్‌ఎఫ్ నుంచి సహాయం అందజేయడం జరుగుతుందనా ్నరు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : తహశీల్దార్ రుద్రగౌడ్..



**కోసిగి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు దృష్ట్యా శరీరంలో ఉష్ణోగ్రతలు పెరిగి వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, ఇందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల రెవిన్యూ అధికారి రుద్రగౌడ్ అన్నారు..ఎక్కువ శాతం ఎండలో తిరగడం వల్ల, వడదెబ్బకు గురవుతారన్నారు.. వడదెబ్బకు గురైన వారిలో చెమట పట్టకపోవడం, శరీరంలో ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం, కొన్నిసార్లు ఫిట్స్ రావడంతో పాటు పాక్షికంగా అపస్మారక స్థితి వంటి లక్షణాలుంటాయని తెలిపారు..కావున ప్రతి ఒక్కరు బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా గొడుగు వాడటం లేదా తెలుపురంగా పలుచటి వస్త్రం వేసుకోవడం, తలకు టోపీ లేదా చేతిరుమాలు వాడడం, వేడి గాలులు తగలకుండా చూసుకోవాలని సూచించారు..అలాగే ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో బయటకు రాకూడదని, కార్యాలయాకు అవసరముంటేనే అన్ని జాగ్రత్తలు పాటిస్తూ రావాల్సి ఉంటుందన్నారు.. ముఖ్యంగా రోజుకు వీలైనన్నీ ఎక్కువసార్లు మంచినీరు త్రాగాలని, నిమ్మరసం, కొబ్బరినీరు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదన్నారు.. ప్రజలు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు..

## ప్రజాధరణ చూసి ఓర్వలేకనే దాడులు



**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనలకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజల్లో విఫరితమైన స్పందన, ఆధరణ వస్తున్నందున దానిని జీర్ణించుకోలేకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి పర్యటనలను అడ్డుకునేందుకు దాడులకు వైకాపా వారిని ప్రొత్సహిస్తున్నారని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అరోపించారు. దళితుల ఓట్ల ద్వారా అందలమెక్కి ఈరోజు వారిని రోడ్లపాలు చేశారని ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో దళిత మంత్రి అయిన ఆదిమూలపు సురేష్ చొక్కా విప్పుకొని అర్థనగ్నంగా రోడ్డుపై నల్లబ్యాడ్జీలు, బెలూన్లతో చంద్రబాబు పర్యటనను అడ్డుకునే ప్రయత ్నం చేసి రాళ్ళదాడికి పాల్పడడంపై తీవ్రంగా ఖండించారు. జగన్‌రెడ్డి ప్రణాళికతోనే మంత్రి సురేష్ అమలుచేశారని విమర్శించారు. ఈసందర్భంగా చంద్రబాబుపై జరిపిన దాడిని నిరసిస్తు ఆదివారం స్థానిక విశ్వేశ్వరయ్య సర్కిల్‌నందు టిడిపి నాయకులు, ఎస్సీ సెల్ కమిటీ సభ్యులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దళితులకు ఏమి చేయలేదని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ మాట్లాడితే దానిని వక్రీకరించి సాక్షీ పేపర్‌లో తప్పుడు వార్తలు రాశారని దళితులను తెలుగుదేశం పార్టీకి దూరం చేయాలనే దురాలోచనతో జగన్ తన పేపర్‌లో ఇష్టమొచ్చినట్లు రాయించారన్నారు. చంద్రబాబు నాయుడుకు దళితులంటే ఎంతో గౌరవం, అభిమానం ఉందని పేర్కొన్నారు. దళితులను ఓటుబ్యాంకుగా వాడుకొని విస్మరించే వారి మాయలో పడవద్దని దళిత సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేంద్రకుమార్, సోమిశెటి నవీన్, రవికుమార్, డి జేమ్స్,గున్నా మార్ క్,ఎస్ అబ్బాస్, సంజీవలక్ష్మీ,సుకన్య, చంద్రకళాబాయి, నాగరాజుయాదవ్, చంద్రకాంత్, ఎం బాల వెంకటేశ్వర్‌రెడ్డి, నరసింహులు, అఖీల్, హనుమంతరావు చౌదరి, కె మహేష్‌గౌడ్,పాల్‌రాజ్, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## రౌడీల దౌర్జన్యాన్ని అరికట్టండి.....



**కర్నూలు క్రైమ్,ఏప్రిల్,23,ప్రభాతవార్త :-కర్నూలు** తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో కొందరు యువకులు గుంపుగా ఏర్పాడి అమయుకుల పై అనుకోని విధంగా దాడి చేస్తు రౌడీ ఇజం చేస్తేన్న వారిని అదుపులోకి తీసుకోని ఇటువంటి వ్యక్తుల ఆటకట్టించండి అని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి కోరారు.ఆయన మాట్లాడుతూ పసుపుల గ్రామ సమీపంలో ఉన్న బాలజీ విలస్ నందు జగదీశ్వర్ రెడ్డి అనే వ్యక్తిని ఒక సాఫ్ట్‌వేర్ యువకుడిని 5,6 మంది కలిసి బహిరంగ ప్రదేశంలో దాడి చేయడం దారుణమైన చర్య అని ప్రశ్నించారు.తాలూకా పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో ఉన్న పుల్లారెడ్డి పాల్నిటెక్నికల్ హాస్టల్ వాచ్ మెన్ విద్యార్థులను అదే గుంపు గాయపరచడం అంటే పోలీసులంటే ఆ గుంపుకు భయము లెక్క లెనట్లు కనిపిస్తుంది.తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులు ఏమి చేస్తున్నట్లో అని ప్రశ్నించారు.దాంతో అగకుండా ఆ రౌడి గుంపు బి తాండ్రపాడు గ్రామంలో నాగరాజు అనే అతని పై దౌజన్యం చేసి కోట్టాగా రక్త గాయలు కాగా ఈయన కూడా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారు.చికిత్స పొందుతున్న వ్యక్తులు ఎంఎల్‌సి చేయించుకుని తాలూకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఆకరణంగా తమ పై దాడి చేసి రక్తం వచ్చేల కోట్టిన రౌడి ముకను కఠినంగా శిక్షించాలని బాధితులు కోరినట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

## ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె,ఏప్రిల్23,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు బనగానపల్లె పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు,అభిమానులు కేక్‌కట్ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే వైసీపీ మైనార్టీ నాయకుడు అత్తార్ జాహీద్ హుస్సేన్ ఆహ్వానం మేరకు రంజాన్ పండుగ విందుకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం అంతా ముస్లింలు ఎంతో కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టిన నెల తరువాత నెలవంక చూసి ముస్లింలు రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలతో నిర్వహించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రార్థనలో పేద,ధనిక బేధాభిప్రాయం లేకుండా అందరు కలిసి ప్రార్థనలు చేసుకోవడం దేవుని సన్నిధిలో అందరు సమానమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,ఎంపిడివో శివరామయ్య,వైసీపీ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్,అబ్దుల్ ఖైర్,డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,సైకిల్‌షాప్ మహబూబ్ వలి,భానుముక్కల సహకార సొసైటీ అధ్యక్షులు నీలి శ్రీనివాసులు,వార్డుమెంబర్ జి.టి.వెంకట్రామిరెడ్డి,సూరా కిషోర్,ఎన్.శివప్రసాద్,పోలూరు వెంకటకృష్ణ,పాత్రికేయులు,వైసీపీ నాయకులు,కాటసాని ఓబుళరెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## 'తిమ్మనాయినిపేటలో పర్యటించిన ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్'



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 23, ప్రభాతవార ్త :** మండలంలోని తిమ్మనాయినిపేట గ్రామంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరిగిన శతాధిక ఉత్సవాల్లో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, గ్రామ వైసీపీ నాయకులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి త్రేక పూజలు నిర్వహించి, కుంభాభిశేకం మహోత్సవంలో పాల్గొన్నారు. అమ్మవారి కాటాక్షం ప్రజలపై ఎళవేళలా వుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ డీఎస్పీ సుధాకరరెడ్డి, వైసీపీ నాయకులు కుమార్, ఆలయకమిటీ అధ్యక్షులు రమేష్‌శెట్టి, సుధాకరశెట్టి, బాలు, శేషఫణి, హరిబాబు, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టాను సారంగా ఆక్రమణ కట్టడాలు - పట్టించుకోని అధికారులు



**నందికొట్కూరు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ రోడ్లను, డ్రైనేజీలను ఆక్రమించి కట్టడాలు కడుతున్న సంభంధిత అధికారులు కన్నెత్తి కూడ చూడడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. 10వ సచివాలయ పరిధిలోకి వచ్చే వినాయకుడి గుడి సమీపంలో ఓ వ్యక్తి సగం సి.సి.రోడ్డును మరో వైపు కాలువను సైతం మూసి దానిపై నిర్మాణం చేపట్టాడు, చుట్టు ప్రక్కల వారు డ్రైనేజీ మూయడం తగదని దాని వలన నీరు అంత రహదారిపై నిలిచి పోతున్నాయని చెప్పిన అతను మీ ఇష్ట వచ్చిన వారికి చెప్పుకోండని ధౌర్జన్యానికి పాల్పడుతున్నట్లుగా తెలిసింది. ఇటీవలే ఎమ్మెల్యే, మున్సిపల్ కమీషనర్, సంభంధిత అధికారులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్తానికులు వారి దృష్టికి తెచ్చిన ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్తానికులు వాపోతున్నారు. ప్రతి వీధిలో ఇలాగే అక్రమ కట్టడాలు ఉన్న పర్యవేక్షించాల్సిన అధికారులు ఉదాసీనత చూపడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు అయిన తరువాత పట్టణంలో దాదాపు 23 మంది టిపిఎస్‌లు నియమించబడ్డారు, వీరు అనుమతులు లేకుండా నిర్మించే కట్టడాలు, ఆక్రమణ కట్టడాలు జరగకుండా చూడాల్సిన భాధ్యత వీరిపై ఉన్న పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పంధించి అక్రమ కట్టడాలను, అనుమతులు లేని కట్టడాలను అరికట్టాలని పలువురు కోరారు.

## చౌడేశ్వరీ దేవి అనుగ్రహము అందరిక కలుగాలి-కాటసాని



**భీమునిపాడు(కోవెలకుంట్ల),ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** చౌడేశ్వరీ మాల అనుగ్రహము అందరికి కలుగాలని యంయల్‌ఎ కాటసానిరామిరెడ్డి కోరారు. కోవెలకుంట్ల మండలంలోని భీమునాడు గ్రామంలో చౌడేశ్వరీ ఉత్సవాలు రెండు రోజులపాటు నిర్వహించారు.అదివారము అర్ధరాత్రి చౌడేశ్వరీ దేవికి జ్యోతులను వెలిగించారు. అనంతరము ప్రజలు అమ్మవారికి భక్తిశ్రద్దలతో పూజలు చేశారు.మద్యహ్నాము యంయల్‌ఎ కాటసాని రామిరెడ్డికుమారుడు కాటసానిఓబుళరెడ్డితో కలిసి గ్రామానికి చేరుకుని దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు చేశారు ఈ సందర్భముగా యంయల్‌ఎకు గోదులఓబుళరెడ్డి అనికుమారురెడ్డి నేతృత్వంలో ఘన స్వాగతము పలికారు జ్యోతుల సందర్భముగా గ్రామంలోకి ఎలాంటి వాహనాలు రాకుండా పొలాల్లో వాహనాలనును డైవర్టు చేశారు అలాగే సిపి నారాయణరెడ్డి నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు.

## అవుకు తిరుణాలకు ప్రజలందరు సహకరించాలి - చల్లా రాజశేఖర్‌రెడ్డి



**అవుకు,ఏప్రిల్23,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని చల్లా పార్టీ కార్యాలయంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి తిరుణాల సందర్భంగా అవుకు గ్రామ రైతు సంఘం పెద్దలు మరియు గ్రామ ప్రజలతో ఆదివారం చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజల యొక్క అభిప్రాయాలను మండల ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చల్లా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి సహాయ సహకారాలు,ఆదరాభిమానాలు ఎల్లవేళలా మాకుండాలని ఆయన కోరారు.అవుకు పట్టణంలో అందరు కలిసిమెలిసి ఉండి ఎల్లవేళలా స్నేహభావంతో మెలగాలని ఆయన కోరారు.అవుకు పట్టణంలో జరిగే తిరుణాలకు అందరి సహకారం అవసరమని ఆయన తెలియజేశారు.అలాగే చల్లా విఘ్నేశ్వరరెడ్డి మాట్లాడుతూ మాకు రాజకీయంతో సంబంధంలేకుండా ప్రజలకు ఎల్లవేళలా చల్లా కుటుంబం అందుబాటులో ఉంటామని తెలియజేశారు.అవుకు గ్రామ అభివృద్ధికి ఎంతవరకైనా తోడ్పాడుతామని హామీ ఇచ్చారు.అలాగే వచ్చే సంవత్సరం శ్రీ చెన్నకేశవస్వామి వారి తిరుణాల సమయానికల్లా స్వామివారికి నూతన రథాన్ని తన సొంత నిధులతో తయారు చేయించుకుటకు చల్లా కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులందరు కలిసి గ్రామ ప్రజల సమక్షంలో శ్రీకారం చుట్టడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ చల్లా విజయ్‌భాస్కర్‌రెడ్డి,అవుకు గ్రామ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి,వైఎస్సార్‌సీపీ యువనాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి,అవుకు గ్రామ మాజీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి రవీం ద్రనాథ్‌రెడ్డి,వైసీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు రైతు సంఘం పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కలిసిన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు

**- ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి శాలువకప్పిన గాధంశెట్టి వేణుగోపాల్**

**- ఆర్యవైశ్యులకు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యేను కోరిన గాధం వేణుగోపాల్**



**బనగానపల్లె,ఏప్రిల్23,ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు బనగానపల్లె ఆర్యవైశ్య అధ్యక్షులుగా గాధంశెట్టి వేణుగోపాల్ ఎన్నిక కావడంతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువకప్పి పూలమాలతో సత్కరించారు.అదే విధంగా ఆర్యవైశ్యులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహాయ సహకారాలు ఉండాలని పట్టణ ఆర్యవైశ ్యలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కోరారు.ఈ సందర ్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణ ఆర్యవైశ్యులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు.ఆర్యవైశ్యులందరూ కలిసి ఉండాలని అప్పుడే ఆర్యవైశ ్యలు అభివృద్ధి చెందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గాధంశెట్టి రవికుమార్,ది రిటైల్ మండి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల చక్రపాణి,ఎస్ఎస్ఎం,సత్యనారాయణశెట్టి,గుండా బాలాజీ,పీఎస్ విద్యాసాగర్,బలరామ్,రవి,బచు ్చ రమేష్‌లతోపాటు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## స్వీపర్ మద్దిలేటి మృతి బాధాకరం - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్,ఏప్రిల్23,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కరీంబాగ్ కాలనీకి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు మద్దిలేటి మృతి అత్యంత బాధాకరమని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు.బనగానపల్లె గ్రామ పంచాయతీలో మద్దిలేటి గత 25 సంవత్సరాల నుంచి పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తూ ఉన్నత సేవలను అందించారన్నారు.గత రెండు రోజుల క్రితం మద్దిలేటి అకస్మాత్తుగా మృతి చెందాడన్న వార్త తనను కలచివేసిందని బీసీ రాజారెడ్డి అనా ్నరు.అదే విధంగా తాను సర్పంచ్ పనిచేసేటప్పటి నుంచి బనగానపల్లె గ్రామ పంచాయతీలో మద్దిలేటి విధులు నిర్వహిస్తున్నాడని తనకు ఎంతో సుపరిచితుడని ఆయన గుర్తు చేసుకున్నారు.విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ ఎంతో నిజాయితీగా ఉండేవాడన్నారు.ఇప్పటి వరకు ఎలాంటి విమర్శలకు తావులేకుండా మద్దిలేటి పనిచేసి అటు ప్రజలు,ఇటు అధికారుల మన్ననలు చూరగొన్నడన్నారు.విధుల పట్ల ఎంతో అంకితభావంతో వ్యవహరించే మద్దిలేటి అకస్మాత్తుగా మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.ఈ మేరకు పారిశుద్ధ ్య కార్మికుడు మద్దిలేటి కర్మకాండల కోసం వారి కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదే విధంగా మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసానిచ్చారు.

## వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్23,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగి ంది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరి యు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపిం చబడుతోంది.ఈ భాగంగా ముందుగా లోకకలా ్యణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించా రు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.

## కంటైనర్ల చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ అరెస్టు



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** జాతీయ రహదారులపై వెళ్లె కంటైనర్లలో చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను నంద్యాల జిల్లా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం షాజపూర్ జిల్లా మక్వాడా గ్రామానికి చెందిన సంజయ్ పడిహార్‌ను అరెస్టుచేసినట్లు ఇతనిపై గతంలో ప్యాపిలి పోలీస్‌స్టేషన్‌లో 2 కేసులు నమోదు అయ్యాయని ఈమేరకు అరెస్టు చేసి రూ.2.96 లక్షల విలువగల బ్లేడ్ బాక్సులను, కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈమేరకు ఖచ్చితమైన సమాచారం రావడంతో సిబ్బంది షాజాపూర్ జిల్లాకు చేరుకొని సంజయ్‌ని అరెస్టు చేసినట్లు తెలిపారు. నంద్యాల, ప్యాపిలి సిసిఎస్ సిఐలు పి రామకృష్ణ, శ్రీరాములు, ఎస్ఐలు శ్రీనివాసులు, రాకేష్, సిబ్బంది ఇబ్రహీం, ఉశేన్‌బాష, శివ ప్రసాద్, టెక్నికల్ సిబ్బందిని ఎస్పీ రఘువీర్‌రెడ్డి అభినందించారు.

## నకిలీ వెబ్‌సైట్‌లను నమ్మవద్దు : ఈఓ లవన్న

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్23,ప్రభాతవార్త :** శ్రీశైలంక్షేత్రంకు తరలివచ్చే భక్తులు నకిలీ వెబ్‌సైట్‌లను నమ్మవద్దని శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న ఆదివారంనాడు తెలిపారు.శ్రీశైలంలో దేవస్థానం వసతిని,ఆన్‌లైన్‌లో రిజర్వ్ చేసుకునేందుకు మరియు అన్నీ ఆర్జితసేవా టికేట్లు,శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం టికెట్లు,శ్రీఘ్రదర్శనం,అతిశీఘ్రదర్శనం మొదలైన అన్నీ టికెట్లను ఆన్‌లైన్‌లో పొందేందుకు భక్తుల కోరకు దేవస్థానం అధికారిక వైబ ్‌సైట్‌లో లేదా దేవదాయశాఖ అధికారిక వైబ్‌సైట్ లను మాత్రమే వినియేగించుకోవాలని వారు తెలిపారు.దేవస్థానం మరియు దేవదాయశాఖ వైబ్‌సైట్ కాకుండా భక్తులు ఇతర నకిలీ వైబ్‌సైట్‌లను ఎట్టి పరిస్థితులను నమ్మిమొసపోవద్దని పేర్కన్నారు.

## కుంటను తలపిస్తున్న రోడ్డు

**:- డ్రైనేజీ పూడ్చడంతో రోడ్డుపైకి నీళ్లు**



**ఆదోని రూరల్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాంత్రికి గ్రామం లో ఒక వ్యక్తి తన ఇంటి ముందు డ్రైనేజీ కాలువపై ఎర్రమట్టి వేయడంతో గ్రామంలో ప్రధాన రహదారి నీటికుంటను తలపిస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇదే విషయం గతంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి గడప గడప కార్యక్రమం విన్నవించినా సమస్య నేటివరకు పరిష్కారం కాలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. డ్రైనేజీ నీరు రోడ్డుపై ప్రవహిస్తుండదంతో రోడ్డుపై నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అలాగే రోగాలు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలోని మట్టిని తీయించి ఆ సమస్యను పరిష్కరించాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

## ఉపాధి అవకాశాలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**- ఎమ్మెల్యే కాటసాని, మేయర్ బి వై రామయ్య**



**కల్లూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** యువత ఉపాధి అవకాశాలతో ఉన్నతస్థాయికి చేరుకోవాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మేయర్ బి వై రామయ్యలు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని బిర్లా కాంపౌండ్ సాయి వసంత్ కాంప్లెక్స్ నందు అరుణారెడ్డి, సాయి భాస్కర్‌రెడ్డి అధ్వర్యంలో టంబుల్ డ్రైక్లినర్స్ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే, మేయర్, డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక హాజరయ్యారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధునాతన దుస్తులు డ్రైక్లినింగ్ వల్ల దుస్తులకు రక్షణగా ఉండి అధిక కాలం మున్నికతో ఉంటయన్నారు. ఇలాంటి చిన్నతరహా పరిశ్రమలను అవగాహనతో కృషిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. యజమాని అరుణారెడ్డి మాట్లాడుతూ దుస్తులు డ్రైక్లినింగ్ చేయడం వల్ల మరకలు తొలగిపోతాయన్నారు. మంచి షైనింగ్‌తో అకర్షణగా ఉంటాయని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై రాళ్లదాడి అప్రజాస్వామికం

**- దళితద్రోహి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి**

**- మంత్రి సురేష్ తీరు సిగ్గుచేటు**

**- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి ధ్వజం**



**కౌతాళం, ఏప్రిల్23, ప్రభాతవార్త ;** టీడీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై రాళ్ల దాడి చేయడం అప్రజాస్వామికమని, దళిత ద్రోహి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని ఉప్పరహాల్ గ్రామంలో సామూహిక వివాహంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం టీడీపీ నాయకులు చందాఖాన్ స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడికి రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రమంతా అరాచకం తాండవిస్తోందన్నారు. ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. గడిచిన రెండేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి లేకపోయినా, అరాచకాలు పేదలపై దాడులు, దుర్మార్గాలు పెచ్చరిల్లాయన్నారు. ప్రజాదరణను చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఓటుతో వైసీపీ పార్టీకి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యం క్రమంలో నాయకులు చెన్నబసప్ప, చందాఖాన్, టిప్పుసుల్తాన్, రమేష్‌గౌడ్, వెంకటరెడ్డి, విజయరామిరెడ్డి, మంజునాథ్, సిద్ధు, రాజానంద్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.